
# తీగబట్టె కెరటం



అంధ్రన భగవతీరావు

అతని వయసు ఫిఫ్టీఫైవ్!

ఆమె వయసు ట్వంటీఫైవ్!

అతనిది కోరికలు ఉడిగిపోతున్న వయసు!

ఆమెది కోరికలు ఉదుకుతున్న వయసు!

అతను ఎన్నోపూవుల మకరందం గ్రోలిన తుమ్మెద!

ఆమె అప్పుడే వికసించిన తాజా సుమం!

అతనికా వయసులో కూడా, ఇంకా ఎన్నెన్నో కొత్తకొత్త రుచులు చవి చూడాలని ఉబలాటం!

ఆమెకా వయసులోనే నెత్తిమీద ఎన్నెన్నో బాధ్యతలు. బరువులు ... బాధలు ... ఏదో తెలియని వైరాగ్యం!

*   *   *

అతనామెను కోరాడు తమకంతో—

ఆమె అతన్ని నిరాకరించింది అసహ్యంతో—

అతను కోపంతో వ్రజరీలా డు.

ఆమె భయంతో వొణికిపోయింది.

అతను పలుగురిని కూచోపెట్టి పోషించ గలడు.

ఆమె పలుగురిని కూచోపెట్టి పోషించాలి.

అతనామెకు బాసుడు!

ఆమె అతనికి స్టెనో!

అతను పులి!

ఆమె పిల్లి!

*   *   *

ఆ రోజు బాసుడి బర్త్‌డే!

స్టెనోకి బాడ్‌డే!

"ఈ రోజు నన్ను సంతోషపెట్టు! నీ వొళ్ళు బంగారం చేస్తాను" అన్నాడతను లాలనగా.

"అది ఈ జన్మకు జరగనిపని" అందామె కఠినంగా.

"అయితే ఇదుగో నీ ఉద్యోగానికి ఉద్వాసన" ఆఖరి అస్త్రం ఊస్టింగ్ ఆర్డర్ రూపంలో ఆమె పైకి విసిరాడు.

ఆమె దెబ్బతిన్న లే(డీ)డి, రెక్కలు తెగిన పక్షి, అడకత్తెరలో పోకచెక్క, నడిసముద్రంలో (తెరచాప తెగిన) నావ, తెగిన గాలిపటం ... మొదలైనవాటిలా విలవిలలాడి పోలేదు. చ్చరున కాగితం చించేసి, తియ్యగా... తేనెలో ఊరబెట్టిన మామిడి పండులా నవ్వింది.

బాసుడు—బాదుషాలా మెత్తబడి, బాదం హల్వాలా కరిగిపోతూ, బందరు లడ్డూ తిన్నట్టు ఫీలయి, గాలి కొట్టిన బంతిలా రెండింతలు ఉబ్బిపోయాడు. పోయాక ...

"నా రాణీ! ... వలపుల విరిబోణీ ... అప్పులమిన్న! ... చక్కని చుక్కా! .... బంగరు బొమ్మా! ... సాయంత్రం మా ఇంటికి పార్టీకి వచ్చేయమ్మా!. అక్కణ్నించలా ఫైవ్‌స్టార్ హోటల్కి చెక్కేద్దాం. స్పెషల్ స్వర్గసుఖాలు ఎంజాయ్ చేసుకుందామ"ని కవిత్వం కక్కాడు.

ఆమె కళ్ళు చిలిపిగా నవ్వాయి.

అతని పళ్ళు వికృతంగా ఇకిలించాయి.

ఆమె గాల్లోకి ముద్దు విసిరింది.

అతనది అందుకోబోయి...బోర్లాపడ్డాడు.

ఆమె కిల కిలా నవ్వింది ...

అతను వికవికా నవ్వి ...

ఆమెను వాటేసుకోబోయాడు ... తుమ్మజిగురులా.

## మ న వి

డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి శీర్షికలకి ప్రశ్నలు పంపేవారు తాము పంపే శీర్షిక పేరు రాసి కేరాఫ్ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగర్, వి జ య వా డ – 520003 అన్న చిరునామాకి పంపాలి. రాసిన వారి పూర్తిపేరు, చిరునామా యివ్వడం ఎంతైనా అవసరం –సం.



డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,

టి. బి. రోడ్, తె నా లి

ఫోన్ : 3700 & 4010.



## మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలు, నిరాశ చెందిన సోదరీమణులు, అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయం వీధి, తెనాలి—2. | 2వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.


# తిరగబడ్డ తెరటం

ఆమె పరుగెత్తిపోతుంది... పాదరసంలా.

ఆతను రివాల్వింగ్ చైర్‌లో కూచుని ఊహాలోకాల్లో తేలిపోయాడు.

ఆమె టైపురైటర్ ముందు కూలబడి ఊహల్లో మునిగిపోయింది.

* * *

అయిదు చుక్కల హోటల్లో మెక్కేసుకుని, పక్కనున్న చక్కనిచుక్క పరువాలతో పండగ చేసుకుంటే, భలే రంజాగా ఉంటుంది (ట). ఆ మజా బాసుడి లాంటి అనుభవజ్ఞులకేగాని అందరికీ తెలుస్తుందా !?

* * *

ఆ సాయంత్రం

బాసుడిగారి భవనం జిగ్ జిగ్ జిగేల్ మంటూంది-రంగుదీపాల తోరణాలతో.

పోర్టికో కళకళ లాడుతోంది-ఖరీదయిన కార్లతో.

భవనం లోపల, ఆకాశమంత విశాలమయిన హాల్లో ఆడా మగా, మగాఆడా, ఆడలాంటిమగ, మగలాంటి ఆడవారితో రెండో స్వర్గంలా ... కన్నుల కింపుగా వెలిగిపోతూంది

బా సు డు ము స లి మ న్మ దు డి లా ముస్తాబయాడు.

బాసుడి ధర్మపత్ని అమ్మవారిలా అలంకరించుకుని హొయలు వొలకబోస్తోంది – అడుగడుగునా.

అతిథి దేవుళ్లూ...దేవతలూ ... 'హేపీ బర్త్‌డే టూయూ'అంటూ కుక్కల కోరస్‌గా అందుకోగా ...

సమధికోత్సాహంతో బాసుడు-కొంపలార్పి నట్టే – కొవ్వొత్తులార్పి, కేకు ఖండన జేసాడు.

అప్పుడతిథి దేవుళ్లూ ప్లస్ దేవతలూ మరింత అత్యధిక సమధికోత్సవాలతో బలం పుంజుకుని – చావు డప్పుల్లా – చప్పట్లు కొట్టారు.

ఆ సమయంలో ...

హ డా వి డి గా, కొంపలంటున్నప్పుడొచ్చే ఫైరింజనులా వచ్చింది బాసుడి స్టెనో వస్తూనే సరిగమలు నొక్కినట్లు 'స' ని సాగదీసి 'రి' చెప్పింది. అంతటితో ఊరుకోక, బాసుడు ఖండించిన కేకు ముక్కను, బాసుడి నోట్లో కూరింది-ఆప్యాయంగా.

అప్పుడందరూ మళ్లీ పిడకలు చరిచినట్లు చప్పట్లు కొట్టారు.

బాసుడు కేసు నమలి, మింగడంలో బిజీగా ఉన్నాడు. స్టెనో తన వ్యానిటీ బాగ్ లోంచి ఒక కాగితాన్ని తీసి, కోకిలలా గొంతు సాగదీసి –

''గౌరవనీయులయిన బాస్‌గారి జన్మదిన శుభసమయంలో, నేనో అపూర్వమయిన చిరుకానుక సమర్పించుకునే ముందు, ఈ ప్రశంశా పత్రాన్ని చదివి అందరికీ వినిపించ జేయమని కోరుతున్నాను.'' అంది.

అతిథి దేవుళ్లలో ఒక దేవుడా 'ప్రశంశా పత్రాన్ని' అందుకుని –

''శ్రీమాన్ బాస్‌గారు తమ ఆఫీసు స్టాఫ్‌ను, ముఖ్యంగా స్టాఫ్‌లోని అందమయిన యువతుల్ని తన వారిగా, వారి కష్టసుఖాల్ని తనివిగా భావిస్తూ కంటి రెప్పవేయక చూసుకుంటారు. వారి సహృదయానికి జోహార్లర్పించుకుంటూ, ఈ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను'' అని చదివాడు.

అపర రతీదేవిలా అలంకరించుకుని, మేనకలా నడచివచ్చి, ఊర్వశిలా అందర్నీ ఊరిస్తున్న, రంభ లాంటి తన పి. ఏని చూసి వెయ్యి వోల్టేజి బల్బులా వెలిగిపోతున్న బాసుడి ముఖారవిందం, చప్పున ఆట్లపెనంలా రూపాంతం చెందుతున్న సమయంలో –

ఎర్రటి కార్పెట్టుకు, లేతతమలపాకులాంటి అందమయిన పాదానికి మధ్య మెరిసిపోతున్న తన హైహీల్ కేసి, స్టెనో చేయి మెరుపులా వెళ్లింది.

* * *

''ఆటోలో అరటిపండు. ఆ అమ్మాయి కొట్టిందని వాకేం బాధలేదుగాని, మా ఆవిడ భర్తనన్న గౌరవం ఏమాత్రం లేకుండ అప్పడాల కర్ర ప్రయోగించడం మా చెడ్డ అవమానంగా ఉందోయ్'' అన్నాడు బాసుడు– బూరెలా ఉబ్బిన మూతితో – డాక్టరు మిత్రున్ని చూస్తూ.

''అయితే ఇష్టమొచ్చింది చేద్దామనుకుంటున్నావ్ మీ ఆవిణ్ని ?'' పీకిన రెండు పళ్ళు బేసిన్‌లో పడేసి చేతులు కడుక్కుంటూ అడిగేడు డాక్టరు

''ముందు బంగారపళ్ళు రెండు కట్టించుకుని, ఆ తరువాత తీరిగ్గా ఆలోచిస్తాను'' అన్నాడు బాసుడు. ★